# బొట్ల బొట్ల చీరగట్టి...

## (జానపద గేయం)

పల్లవి : బొట్ల బొట్ల చీరగట్టి బొమ్మంచు రైక తొడిగి ..2..

నీ కోసం నే వస్తినిరో నా ముద్దుల మామయ్యో

నువు రానే రాక పోతివిరో నా ముద్దుల మామయ్యో ..బొట్ల..

చరణం: మేడారం జాతరలో సమ్మక్క గుడి కాడా ..2..

మన చూపులు రెండు కలిసెనురో నా ముద్దుల మామయ్యో ..బొట్ల..

చరణం: శ్రీశైలం జాతరలో మల్లన్న గుడి కాడా ..2..

మన మనసులు రెండు కలిసెనురో నా ముద్దుల మామయ్యో ..బొట్ల..

చరణం: కొమరెల్లి జాతరలో రాజన్న గుడి కాడా ..2..

మన చేతులు రెండు కలిసెనురో నా ముద్దుల మామయ్యో ..బొట్ల..

చరణం: ఏడుకొండల వెంకన్న కొండ పైన నా తోటి ..2..

మనువాడుతా నంటివిరో నా ముద్దుల మామయ్యో ..2..

నువు రానే రాక పోతివిరో నా ముద్దుల మామయ్యో ..2..

..బొట్ల..

( ఈ పాట సేకరించబడినది )

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com